గ్రామ సభలకు సహకరించాలి

ములుగురూరల్, జనవరి 15 : జిల్లా లోని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించామని, గురువారం నుండి 20 వరకు నిర్వహించే గ్రామ సభలకు ప్రజ లంతా సహకరించాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు విషయంలో ప్రజల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కలెక్ట రేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశా మని పేర్కొన్నారు. 18004257109 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చునని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామ సభల్లో అభ్యం తరాలను స్వీకరించి అర్హుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేస్తామని తెలిపారు.

నేటి నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు

కాటారం, జనవరి 15 : మండల వ్యాప్తంగా నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్య టించనున్నారు. ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీరస్వా మి, ఏవో పూర్ణిమ, డీటీ రామ్మోహన్, ఏపీ వో వెంకన్న పర్యవేక్షణాధికారులుగా మేడి పల్లి, మద్దులపల్లి, కాటారం, రేగులగూడెం, ధర్మసాగర్, శంకరంపల్లిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇళ్లపై క్షేత్రస్థాయి పర్యట నలు గురువారం ప్రారంభమవుతాయని ఎంపీడీవో బాబు పేర్కొన్నారు. 17న కొత్త పల్లి, చిద్నెపల్లి, ధన్వాడ, ఒడిపిలవంచ, గం గారం, దామెరకుంట జీపీల్లో, 18న అంకు షాపూర్, బయ్యారం, ఆదివారంపేట, వీరా పూర్, ప్రతాపగిరి, విలాసాగర్, 20న ఇబ్ర హీంపల్లి, నస్తూరుపల్లి, గుమ్మళ్లపల్లి, జాద రావుపేట, గుండ్రాత్‌పల్లి, చింతకాని పంచా యతీల్లో పర్యటనలుంటాయని తెలిపారు. అలాగే, 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు వివరించారు.

'అన్నంపల్లిని జీపీగా ప్రకటించాలి'

ములుగురూరల్, జనవరి 15 : ములుగు మండలం జగ్గన్నపేట పంచాయతీ పరిధిలోని అన్నంపల్లిని ప్రత్యేక పంచాయ తీగా ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందర్‌నాయక్ కోరారు. బుధవారం గ్రామస్తులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాన్ని కొత్త జీపీగా ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి, ప్రస్తుతం చిన్నగం టూరుపల్లిని ప్రత్యేక జీపీగా చేస్తున్నామన డంతో సరికాదన్నారు. మంత్రి సీతక్క చొరవ తీసుకొని అన్నంపల్లిని ప్రత్యేక జీపీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేక పోతే గ్రామస్తులను కలుపుకొని పోరాటానికి కార్యాచరణ రూపొందించి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

లారీల సమ్మెపై స్పందించాలి

కృష్ణ కాలనీ, జనవరి 15 : భూపాలపల్లి కాకతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో లారీ ఓనర్లు బొగ్గు రవాణా కిరాయి లను పెంచాలని నాలుగు రోజులుగా సమ్మె చేపట్టినప్పటికీ ట్రాన్స్‌పోర్టు యాజమాన్యా లు స్పందించకపోవడం సరికాదని బీజేపీ భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్‌రెడ్డి తెలిపారు. సమ్మెతో 4 వేల మంది కూలీలపై ప్రభావం పడుతున్న దని, ఇప్పటికైనా స్థానిక నాయకులు, సింగ రేణి అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని ఒక ప్రకటనలో కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

చిట్యాల : అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

మొగుళ్లపల్లి : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

టేకుమట్ల : అరెస్టయి నినాదాలు చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల/ఏటూరునాగారం/గణపురం/మొగుళ్లపల్లి/టేకుమట్ల, జనవరి 15 : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుకు వ్యతి రేకంగా నిరసనల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పండుగ పూట పోలీసులు వచ్చి బీఆర్ఎస్ నాయకులను ఇండ్ల నుంచి తీసుకెళ్లారు. చిట్యాల పోలీసులు మంగళ వారం తెల్లవారుజామునే అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పీఏసీ ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, పార్టీ మండల యూత్ అధ్య క్షుడు తౌటం నవీన్, మాజీ సర్పంచ్‌లు కర్రె అశోక్‌రెడ్డి, పుట్టపాక మహేందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు దామెర రాజు, చిలుమల రమణ చారి, నాయకులు పెరుమండ్ల రవీందర్, చందు ఉన్నారు. ఏటూరునాగారంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావుతో పాటు మరో 15 మంది పోలీసులు అరెస్టు చేశారు. సుమారు రెండు గంటల పాటు పోలీసు స్టేషన్‌లో ఉంచి తర్వాత సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో నాయకులు కాకులమర్రి ప్రదీప్‌కుమార్, తుమ్మ మల్లారెడ్డి, వలిబాబా, తాడూరి రఘు, బాస పుల్లయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, ముస్తాఫా, తది తరులు ఉన్నారు. గణపురంలో పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టుకు నిరస నగా హుజూరాబాద్ బయల్దేరిన స్థానిక బీఆర్ఎస్ నాయకులను పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి రవి, యూత్ నాయకుడు మాటేటి రమేశ్ ఉన్నారు. మొగుళ్లపల్లిలో అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు దాన బోయిన రాములు, పెంతల రాజేంద్రరెడ్డి, నాయకులు గడ్డం రాజు, బండారి భిక్షపతి, గుడిమల్ల రమేశ్, సాంబయ్య, తదితరులు ఉన్నారు. టేకుమట్లలో అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీపీ బందెల నరేశ్, మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేశ్ యాదవ్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి, బీఆర్ఎస్ టేకుమట్ల గ్రామ అధ్యక్షుడు నిమ్మల స్వామి, యువజన నాయకులు మహ్మద్ అక్రమ్, బందెల శ్రావణ్ తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం : పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

గణపురం : అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

పురుగుల మందు తాగి దివ్యాంగుడి ఆత్మహత్య

తాడ్వాయి, జనవరి 15 : క్షణికావేశంలో పురుగుల మందు తాగి దివ్యాం గుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై కథనం ప్రకారం.. త్వాడాయి పంచా యతీ పరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన దివ్యాంగుడు మునుకుంట్ల రాజు(45)కు పది రోజుల క్రితం కుటుంబ సభ్యులతో గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన రాజు ఇంట్లోనే పురుగులు మందు తాగాడు. గమ నించిన కుటుంబ సభ్యులు ములుగు దవాఖానకు తరలించగా, పరిస్థితి విష మంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్సపొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒంటరి తనం భరించలేక వృద్ధురాలు..

మంగపేట జనవరి 15 : ఒంటిరితనాన్ని భరించలేక ఓ వృద్ధురాలు ఉరే సుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై టీవీఆర్ సూరి కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన చెట్టె నాగమ్మ(75) భర్త చాలా ఏళ్లక్రితం మృతి చెందాడు. ఆమెకు పిల్లలు కూడా లేరు. దీంతో ఒంటరి జీవితం గడుపు తోంది. అప్పుడప్పుడు మండలకేంద్రంలోని వృద్ధాశ్రమంలో భోజనం చేసి, ఇంటికి వెళ్లేది. ఒంటరి జీవితం భారం కావడంతో సంక్రాంతి పండుగ రోజు ఇంటి నుంచి బయటకు వెళ్లింది. మండల కేంద్రంలోని సంద్రోని ఒర్రె వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అటువైపు నుంచి వస్తున్న కోమటిపల్లి గ్రామస్తులు మంగళవారం చూసి బంధువులకు సమాచారం అందించారు. మృతురాలి బంధువు తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మల్లూరు ఘాట్‌రోడ్డు లోయలో పడిన కారు

మంగపేట, జనవరి 15 : మండలంలోని మల్లూరు గుట్టపై హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి దర్శనానికి ఘాట్ రోడ్డుపై నుంచి వెళ్తున్న భక్తుల కారు లోయలో పడిపోయిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన సింగ రేణి ఉద్యోగి దోసపాటి కిశోర్ దంపతులు కుటుంబసభ్యులతో కలిసి మల్లూరు దైవ దర్శనానికి వచ్చారు. క్రమంలో ఘాట్ రోడ్డు మీదుగా గుట్టపైకి ఎక్కు తున్న క్రమంలో కారు ఒక్కసారిగా వెనక్కి వెళ్లి లోయలో పడింది. ఈ ఘట నలో కిశోర్ దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రాణాపాయం తప్ప డంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అడవి పంది ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ములుగురూరల్, జనవరి 15 : అడవి పంది ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కాసిందేవిపేట పంచాయతీ పరిధిలోని రాంనగర్ తండాకు చెందిన నూనావత్ రాజేందర్ మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో తన ద్విచక్ర వాహనంపై రాంనగర్ తండా నుంచి జంగాలపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఆకస్మాత్తుగా అడవి పంది వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేందర్‌కు తీవ్ర గాయాలు కాగా, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. తలకు బలమైన గాయం కావడంతో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం రాజేందర్ ఆపస్మారక స్థితిలోనే ఉన్నట్లు తెలిసింది. ప్రభుత్వం, ఫారెస్టు అధి కారులు దీనిపై విచారణ చేపట్టి, బాధితుడికి ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి..

గణపురం, జనవరి 15 : తాటి చెట్టు పై నుంచి కింద పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండల కేంద్రా నికి చెందిన గీత కార్మికుడు పుట్ట సంపత్ వృత్తిలో భాగంగా మంగళవారం తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుకు ఉన్న గుయ్యి జారడంతో అతడు కింద పడ్డాడు. దీంతో చేయి, కాలు, ఛాతికి తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు 108 వాహనంలో అతడిని భూపాలపల్లిలోని వంద పడ కల దవాఖానకు తరలించారు. గాయపడ్డ గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదు కోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి, మాజీ అధ్యక్షుడు మార్క కుమార్ గౌడ్, మామిండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, ఆరెల్లి శంకర్ గౌడ్, మార్క కొమురయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ములుగురూరల్, జనవరి15 : వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆర్టీవో శ్రీనివాస్ సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలో రవాణా శాఖ కార్యాలయంలో ద్విచక్రవాహనదారులకు బుధ వారం అవగాహన కల్పించారు. వాహనాలను నడిపే క్రమంలో లైసెన్స్, వాహన కాగితాలను కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్ర మంలో ఏఎంవీఐ వినోద్‌రెడ్డి, కానిస్టేబుల్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ మాధవ్, సిబ్బంది వేణుకుమార్ పాల్గొన్నారు. అలాగే, ములుగు ఎస్సై వెంక టేశ్వరరావు ఆధ్వర్యంలో బండారుపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై-3 లక్ష్మా రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల అమలుకు సన్నాహక సమావేశం

మాట్లాడుతున్న తహసీల్దార్

మంగపేట జనవరి15 : ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసా, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈ నాలుగు పథకాలను అమలు చేయుటకు అవసరమైన సమన్వయ కమిటీల ఏర్పాటు, క్షేత్ర స్థాయి పర్యటన, గ్రామ సభల నిర్వహణ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారి తుల రవి ఆధ్వర్యంలో చర్చించారు. సమావేశంలో తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో భద్రు, ఏవో చేరాలు, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 15 : జిల్లాలో ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీవోసీ సమావేశం మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, డీఆర్డీవో, పౌర సరఫ రాలు, గృహ నిర్మాణం, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ విధివిధానాలకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామస భలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, డీఆర్డీఏ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో 20 వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించేలా షెడ్యూల్ తయారు చేసినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, అలాగే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలన్నారు. ప్రతి గ్రామ సభలో జాబితాను ప్రదర్శించాలన్నారు. రేషన్‌కార్డుల జారీలో జిల్లా స్థాయిలో డీసీఎస్‌వో పర్యవేక్షకులుగా వ్యవహరిం చాలని, మండల స్థాయిలో ఎంపీడీవో, మున్సిపాలిటీలో మున్సి పల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

మండల ప్రత్యేక అధికారుల నియామకం

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పథకాల పర్యవేక్ష ణకు మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ నియ మించారు. డీపీవో వీ నారాయణ రావును భూపాలపల్లి మండలా నికి, డీడబ్ల్యూవో కే చిన్నయ్యను చిట్యాల మండలం, డీవీఏహె చ్‌వో కుమారస్వామిని గణపురం, డీఆర్‌డీవో నరేశ్‌ను కాటారం, డీఎఫ్‌వో ఆర్ అవినాష్‌ను మల్హార్‌రావు మండలం, డీఎల్‌పీవో ఎం వీరభద్రయ్యను మహాదేవ్‌పూర్, ఈడీఎస్‌సీ వెంకటేశ్వర్లును మహా ముత్తారం, డీఎస్సీడీవో సునీతను మొగుళ్లపల్లి, హార్టికల్చర్ అధి కారి సునీల్‌ను రేగొండ, డీఏవో విజయభాస్కర్‌ను పలిమెల, డీబీ సీడీవో శైలజను టేకుమట్ల మండలం ప్రత్యేక అధికారిగా నియమిం చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మేడారానికి పోటెత్తిన భక్తులు

సౌకర్యాలు లేక ఇబ్బందులు పడిన ప్రజలు

పొలాల్లోని బోర్ వద్ద స్నానాలు చేస్తున్న భక్తులు

తాడ్వాయి, జనవరి15 : వన దేవతలు మేడారం సమ్మక్క, సారల మ్మను దర్శించు కునేందుకు బుధ వారం భక్తులు పోటెత్తారు. అయితే, భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్ప లేదు. గద్దెల వద్ద తాగునీరు లేక ఇబ్బందులు పడ్డారు. జంపన్నవాగులో నీరు లేకపోవడంతో స్నానఘట్టాలపై ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వద్ద స్నానాలు చేసేందుకు గంటల తరబడి నిరీక్షించారు. భక్తుల రద్దీకి అను గుణంగా మరికొన్ని బ్యాటరీ ఆప్ ట్యాప్స్ ఏర్పాటు చేయకపోవడంతో కొందరు పక్కనే ఉన్న పంట పొలాల్లోని మోటార్ల వద్దకు వెళ్లగా ఒక్కోక్కరు రూ.20 చెల్లించి స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమ్మవార్ల దర్శ నానికి భక్తులు భారీగా తరలిరాగా సమస్యలు చెప్పుకునేందుకు ఈవో అందు బాటులో లేడు. దేవాదాయశాఖ సిబ్బంది ముగ్గురు మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగతా వారు కార్యాలయానికి పరిమితం కావడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. దీంతో అధికారుల తీరుపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో మినీ జాతర జరుగనుండగా భక్తులకు ఏం సౌక ర్యాలు కల్పిస్తారో అంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

టేకుమట్ల ఎస్సైగా సుధాకర్ బాధ్యతలు

టేకుమట్ల, జనవరి 15 : టేకుమట్ల ఎస్సైగా సుధాకర్ బుధవారం బాధ్య తలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్సై ప్రసాద్ వరంగల్‌కు బదిలీపై వెళ్లగా, భూపాలపల్లి ఎస్సై సుధాకర్ టేకుమట్లకు వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది, నాయకులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

పలుచోట్ల ముగ్గులు, ఆటల పోటీలు

కాటారం/వెంకటాపురం(నూగూరు)/కన్నాయి గూడెం/వెంకటాపూర్, జనవరి 15 : ములుగు, భూపాలపల్లి జిల్లాల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు ఉదయాన్నే ఇండ్ల ముందు రంగవల్లులతో అలంకరించుకున్నారు. పిండి వంటలు చేసుకున్నారు. రైతులు ఎద్దులను అలంక రించారు. పలువురు మహిళలు ఇండ్లల్లో సంక్రాంతి నోములతో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గ్రామా లనీ పండుగతో కళకళలాడాయి. చిన్నారులు గాలిప టాలు ఎగురవేసి సందడి చేశారు. కాటారం అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి దర్శనం సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటాపు రం(నూగూరు) మండల కేంద్రంతోపాటు చొక్కాల గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే, వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా పైడాకుల అశోక్, ధనసరి సూర్యలు పాల్గొని బహుమతులు అందజేశారు. కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో ఆది వాసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన రాంపూర్ జట్టుకు మొదటి బహుమతిగా 20 వేల నగదు, షీల్డ్‌ను అందించారు. గూర్రేవుల రామాలయం ఆవరణలో బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ముందుగా రామా లయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

ఆగి ఉన్న కారును ఢీకొన్న ఇన్నోవా

ప్రమాదాన్ని పరిశీలిస్తున్న వారిపైకి దూసుకొచ్చిన బైక్.. కానిస్టేబుల్‌తో పాటు ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రమాదానికి కారణమైన ఇన్నోవా వాహనం

ములుగు, జనవరి15(నమస్తేతెలం గాణ) : అతివేగంగా వెళ్తున్న ప్రభుత్వ వాహనం ఆగి ఉన్న కారును ఢీకొట్టిన ఘటన ములుగు మండలం జంగాలపల్లి శివారు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన శ్రీని వాస్‌రెడ్డి కొత్తగూడెం విద్యుత్ శాఖ ఏడీగా పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చి తిరిగి కుటుంబ సభ్యు లతో తన స్విఫ్ట్ డిజైర్ కారులో కొత్తగూడెం వెళ్తున్నాడు. ఈ క్రమంలో జంగాలపల్లి శివారులో జాతీయ రహదారి పక్కన కారు ఆపాడు. అయితే, ములుగు నుంచి అటుగా వెళ్తున్న ప్రభుత్వ ఇన్నోవా వాహనం అతివేగంగా వచ్చి శ్రీనివాస్‌రెడ్డి కారును వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న స్థానికులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్న క్రమంలో ములుగులోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్‌లో విధులు ముగించుకుని గోవిం దరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన గాజ మణికంఠ తన ద్విచక్రవాహనంపై వస్తూ ప్రమాదం జరిగిన స్థలం వద్ద ఉన్న వారిని గమనించకుండా వేగంగా వచ్చి కానిస్టేబుల్ రజినీకాంత్‌తో పాటు ములుగుకు చెందిన ల్యాదెళ్ల అశోక్‌ను ఢీకొట్టి, రోడ్డుపై అదుపు తప్పి పడిపోయాడు. దీంతో ఆ ఇద్దరితోపాటు మణికంఠకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు వారినని 108 వాహనంలో ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇందులో మణికంఠ పరిస్థితి విషమంగా ఉండ డంతో కుటుంబ సభ్యులు వరంగల్‌కు తరలించారు. కానిస్టేబుల్ రజినీకాంత్, అశోక్ ములుగు ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. కాగా, ప్రమా దానికి కారణమైన ఇన్నోవా వాహనానికి నంబర్ ప్లేట్ లేకపోవడం, ప్రభుత్వ వాహనం అని స్టిక్కర్ ఉండడంతో అందులో ఎవరు ఉన్నారనేది ప్రశ్నగా మారింది. ప్రమాదం జరిగిన సమయంలో సదరు ప్రభుత్వ వాహనం నుంచి డ్రైవర్ దిగి వచ్చి స్విఫ్ట్ డిజైర్ కారులో ఉన్న విద్యుత్ ఏడీ గల్లా పట్టి, ఇది వాహనం మంత్రికి సంబంధించిన వాహనం అన్నాడని స్థానికులు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా పోలీసులు టోయింగ్ వెహికిల్‌తో అక్కడి నుండి తొలగించే సమయానికి ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్లు తొలగించి ఉండడం సైతం అనుమానాలకు తావిస్తోంది. పోలీస్ ఉన్నతాధికారులు దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే, సదరు ప్రభుత్వ వాహనంలో ఎవరు ప్రయాణించారో.. ఎందుకు స్టిక్క ర్లను తొలగించారో తెలియనుంది.

సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు దరఖాస్తులు

ఏటూరునాగారం, జనవరి 15 : ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో పోడు భూములకు హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులు కుసుమ్ పథకం కింద సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవా లని ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన రైతులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 19లోగా గిరిజన సంక్షేమశాఖ డీడీకి దరఖాస్తులు సమర్పించాలని కోరారు. గిరి జన రైతులు తమ భూములను స్వయం సహాయక సంఘాలకు లీజు, కౌలుకు కూడా ఇచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. వివరాలకు 94937 71102 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మేడిగడ్డకు 3,777 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్,జనవరి 15 : మండలంలోని అంబట్‌పల్లిలో ఉన్న మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌కు బుధవారం 3,777 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద